# సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- దివ్యాంగుల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి
- నర్సంపేటలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ద్వారకపేట ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. దివ్యాంగులను ఏనాడు పట్టించుకోని నాయకులను ఏమాత్రం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇదే ఫార్ములా ఫాలో కావాలన్నారు. ఒకప్పుడు రూ.200 పింఛన్ ఇచ్చి, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను అవమానపర్చిన గత ప్రభుత్వాలు మళ్లీ ఓట్ల కోసం వస్తున్నాయనారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు రూ.4వేల పింఛన్ అందించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిదన్నారు. బీఆర్ఎస్‌కు మనమంతా రుణపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంతో దీర్ఘకాలిక సమస్యను సాధ్యమైనంత వరకు తీర్చగలిగామన్నారు. నర్సంపేట వ్యవసాయంలో అగ్రగామిగా నిలిచిందనారు. ధాన్యం ఉత్పత్తి పెరిగిందని, గోదాంల నిర్మాణంతో పాటు సబ్సిడీ రుణాలు, రైతు ఆర్థికంగా వృద్ధి చెందేలా పలు రకాల పైలట్ ప్రాజెక్టులు తీసుకొచ్చినట్లు తెలిపారు. నర్సంపేటను మెడికల్ కళాశాల, జిల్లా దవాఖానతో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నూతనంగా మంజూరు చేసిన గురుకులాలు ఎంతో మంది పేద బిడ్డల చదువుకు తోడ్పాటునందిస్తున్నాయన్నారు. ఒకప్పుడు గ్రామాలు ఎలా ఉన్నాయో... ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించి, మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. గతంలో తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపారని, ఈసారి కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యేను చేసే, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేస్తానని తెలిపారు. రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ దివ్యాంగుల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పింఛన్‌ను రూ.4వేలకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అలాగే, భవిష్యత్‌లో రూ.6వేలకు కూడా పెంచనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడం గొప్ప విషయమన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించిందన్నారు. రాబోవు కాలంలో ఆ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మన ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చి, సామాజిక ప్రగతికి ఎంతగానో సహకరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ, రాయిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, జాగృతి దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి, ఎంపీఆర్డీ ఇండియా జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, మండలాల దివ్యాంగుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## సభ సక్సెస్.. కార్యకర్తల్లో జోష్

- సహకరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు
- ప్రతిపక్షాలవి నిరాధార ఆరోపణలు
- క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్

న్యూశాయంపేట, అక్టోబర్ 28 : భట్టుపల్లిలో శుక్రవారం జరిగిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో కార్యకర్తల్లో జోష్ పెరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హంటర్‌రోడ్డులోని వర్ధన్నపేట నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేశ్ మాట్లాడుతూ పసలేని ప్రతిపక్షాల ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దన్నారు. రింగు రోడ్డు భూములు పోవుడు లేదని, ఎన్నో ఏళ్లుగా శివారు గ్రామ రైతుల సమస్యగా ఉన్న సాదాబైనామా గురించి సీఎం కేసీఆర్ స్పష్టత ఇచ్చారన్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యేగా తనను మూడో సారి గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సభకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. సీఎం కేసీఆర్‌పై ఉన్న నమ్మకమే నిన్నటి సభకు నిదర్శనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో నిరుద్యోగ యువత, మహిళలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సకాలంలో ఎరువులు, విత్తనాలు, రైతు బంధు, రైతు బీమా, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణదేనన్నారు. 11 సార్లు కాంగ్రెస్‌కి అధికారం ఇస్తే ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. మాకు రెండు సార్లు అవకాశం ఇస్తే 11 సార్లు రైతు బంధు ఇచ్చామన్నారు. సమావేశంలో రైతు రుణ విమోచన కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, ఆవాల విక్టర్, పీఏసీఎస్ చైర్మన్లు ఊకంటి వనంరెడ్డి, జక్కు రమేశ్ గౌడ్, జైపాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీకర్, రైతు బంధు కోఆర్డినేటర్ సురేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు, స్పందన్, మండల యూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకుడు హరీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిటిజన్ చార్టర్‌ను అమలు చేయాలి

వరంగల్, అక్టోబర్ 28 : సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేస్తూ నిర్దేశిత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించాలని బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ సిబ్బందికి సూచించారు. శనివారం కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పన్నుల వసూళ్ల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా పన్నుల వసూళ్ల పురోగతిని ఆర్ఐలు పర్యవేక్షించాలన్నారు. లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫైళ్లు పెండింగ్‌లో ఉంచకుండా పారదర్శకంగా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాది బేగం, సూపరింటెండెంట్ హబీబ్, ఆర్ఐలు విజయ్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



స్కూల్‌కు కంప్యూటర్‌ను అందజేస్తున్న శ్రీనివాసాచారి

## పాఠశాలకు కంప్యూటర్ అందజేత

న్యూశాయంపేట, అక్టోబర్ 28 : గ్రేటర్ 31వ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ ఉపాధ్యాయుడు శ్రీనివాసాచారి సమకూర్చిన కంప్యూటర్‌ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం స్వామి, ఉపాధ్యాయులు దేవమణి, సరళ, సుమలత, మహనందరెడ్డి, చంద్రమోహన్, నరేందర్, సీహెచ్ రవీందర్‌రాజు, డీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆలయాల మూసివేత

హనుమకొండ చౌరస్తా/భీమదేవరపల్లి, అక్టోబర్ 28 : పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో ద్వారబంధనం చేసినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, ఈవో వెంకటయ్య తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం తెరిచి సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే, కొత్తకొండలోని వీరభద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి మహానివేదన జరిపి, మధ్యాహ్నం ఆలయ ద్వారాలు మూసివేసినట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం మహాసంప్రోక్షణ, అభిషేకాలు చేసిన అనంతరం ఇతర ఆర్జిత సేవలు యథావిధిగా జరుగుతాయని ఆయన వెల్లడించారు.

## అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి


ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కమలాపూర్ నాయీబ్రాహ్మణులు

కమలాపూర్, అక్టోబర్ 28 : అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమైతుందని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నాయీబ్రాహ్మణులు శనివారం బీఆర్ఎస్‌లో చేరగా, గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అణగారిన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలతో ఎలాంటి అభివృద్ధి జరుగదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు, తాగు, సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. ఉప ఎన్నికలో హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన ఈటల రాజేందర్ రెండేళ్లయినా సొంత ఊరు కమలాపూర్, మండలానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయీబ్రాహ్మణుల కోసం ఉచిత కరెంటు అందిస్తున్నారని పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాంబాబుతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

## సంక్షేమ పథకం అందని గడప లేదు


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హరి రమాదేవి

భీమదేవరపల్లి, అక్టోబర్ 28 : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందని గడప లేదని రాష్ట్ర సహాయ పునరుత్పత్తి సాంకేతికత, సరోగసి బోర్డు సభ్యురాలు డాక్టర్ హరిరమాదేవి అన్నారు. శనివారం మండలంలోని ముల్కనూరులో ఆమె విలేకరులతో మాట్లాడారు. గడిచిన పదేళ్లలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా మార్చారన్నారు. రైతులకు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మహిళలకు కేసీఆర్ కిట్, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు పిల్లల విద్యాభివృద్ధికై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలను స్థాపించినట్లు తెలిపారు. కరీంనగర్‌లో రెండు సార్లు ఓడిపోయిన పొన్నం ప్రభాకర్ బీసీ పేరుతో ఇక్కడికి వచ్చి నిలబడటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేసిందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. మచ్చలేని మనిషి సతీశ్ కుమార్ అని అన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు అప్పని పద్మ, యాటపోలు రాజమణి, నల్ల కొసన్న, సాతూరి రమ, నాయకులు శనిగరం సదానందం, ఏనుగు సత్యవతి, గొల్లెన బాలమణి, చీకట్ల జ్యోతి, కాల్వ సునీత, కొండబత్తిని మాధవి, ప్రేమకళ, జక్కుల రాజు పాల్గొన్నారు.

## చీఫ్‌విప్‌ను విమర్శిస్తే సహించేది లేదు

బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్

హనుమకొండ సిటీ, అక్టోబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్న సమయంలో యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన నాయిని రాజేందర్‌రెడ్డి నేడు అభివృద్ధి ప్రదాత దాస్యం వినయ్ భాస్కర్‌పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. 9వ డివిజన్‌లో బీఆర్ఎస్వీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సాయితేజ్, ఇన్‌చార్జిగా కిశోర్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ భూ కబ్జాలను అడ్డుకోబోయిన విద్యార్థి నాయకులను లాఠీలతో కొట్టించిన చరిత్ర నాయిని రాజేందర్‌రెడ్డిదన్నారు. వినయ్‌భాస్కర్‌ను మళ్లీ విమర్శిస్తే ఇక ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీకటి ఆనంద్, సిరాసి కృష్ణ, బీఆర్ఎస్వీ నాయకులు పస్తం అనిల్, పిట్టల కల్యాణ్ పాల్గొన్నారు.

## రైల్వే ఈసీసీఎస్ ఎన్నికల్లో రైల్వే మజ్దూర్ యూనియన్ జయకేతనం

13 డెలిగేట్స్ స్థానాలకు 12 స్థానాల్లో గెలుపు

కాజీపేట, అక్టోబర్ 28 : దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (ఈసీసీఎస్) డెలిగేట్ ఎన్నికల్లో కాజీపేట రైల్వే జంక్షన్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయకేతనం ఎగురవేసింది. కాజీపేట రైల్వే ఈసీసీఎస్ 11వ నియోజకవర్గం పరిధిలోని 13 డెలిగేట్స్‌కు ఈ నెల 16, 17, 18 తేదీల్లో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించే కార్మికులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోగా, 19న మిగతా కార్మికులు ఓటు వేశారు. సికింద్రాబాద్ సౌత్ లాలాగూడ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ నెల 25న లెక్కింపును ప్రారంభించగా, 28న ఫలితాలను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. రైల్వే మజ్దూర్ యూనియన్‌కు చెందిన 12 మంది డెలిగేట్స్‌లో శ్రీనివాస్, ఐ అనిల్, డీ శ్రీనివాస్ యాదవ్, బీ సునీల్, డీ రాఘవేందర్, ఎల్‌కే యాదవ్, ఈ రాజేందర్, పీ వేదప్రకాశ్, శ్యాం, బీ రాజు, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, రైల్వే ఎంప్లాయిస్ సంఘ్‌కు చెందిన ఒక డెలిగేట్ గెలుపొందారు. వీరిని రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ అభినందించారు.